క్లుప్తంగా

బాధ్యులపై చర్యలు తీసుకోండి

తెనాలిఅర్బన్: అవినీతికి పాల్పడుతున్న వైద్యులు, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. సాక్షి దిన పత్రిలో గత నెల 26న జిల్లా వైద్యశాలలో దళారుల దందా శీర్షిక కథనం వెలువడిన విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా వైద్యశాలకు వచ్చిన ఆయన సాక్షిలో వచ్చిన కథనంపై ఆరా తీశారు. పత్రికల్లో కథనాలు వస్తుంటే ఎందుకు స్పందించడం లేదని అధికారులను ప్రశ్నించడంతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరిపై వేటుపడితే మిగిలిన వారు సెట్ అవుతారంటూ హితువు పలికారు. ఈ నెలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించేలోపు చర్యల ప్రక్రియ పూర్తి కావాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, సీనియర్ వైద్యులు డాక్టర్ జె.హనుమంతరావు, డాక్టర్ మజీదాబేగం, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే హక్కుల సాధన

కొల్లిపర: ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకోగలుతామని ఆశవర్కర్లు గుర్తించాలని సీఐటీయూ నాయకులు ములకా శివసాంబిరెడ్డి తెలిపారు. మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆశ వర్కర్లు భవిష్యత్ పోరాటాలు నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం ఆశ వర్కర్లుకు మండలస్థాయి కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో శివలీల అధ్యక్షురాలిగా, ఎం.జయప్రద కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా పద్మసాయి, శకుంతల కోశాధికారిగా తిరుపతమ్మను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

రేషన్ పంపిణీ ఆదేశాలు వెంటనే వెనక్కి తీసుకోవాలి

తెనాలిఅర్బన్: పొన్నూరు మండలంలో రేషన్ సరఫరాను సచివాలయ ఉద్యోగులతో చేయించాలని అధికారులు ఇచ్చిన ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ తెనాలి పట్టణ అధ్యక్షుడు షేక్ జానీ బాషా డిమాండ్ చేశారు. తెనాలిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ఇచ్చాన ఆదేశాలు సచివాలయ ఉద్యోగులకు కించపరిచేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెల ప్రారంభమైన ఇంతవరకు నేషనల్ ఇంక్రిమెంట్‌లు, సీనియార్టి జాబితాను ప్రకటించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో కార్యదర్శి కె.దర్మేంద్ర సాయి, అజయ్‌కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పాశ్చాత్య సంస్కృతితో జీవనశైలి వ్యాధులు

తెనాలి: అనాదిగా వస్తున్న మూఢనమ్మకాలను విశ్వసిస్తూ పాశ్చాత్య జీవన సంస్కృతిని అలవరచుకుంటున్న కారణంగా గతంనుంచీ వున్న టీబీ, కుష్టు వంటి వ్యాధులను జయంచటం అటుంచి, మరిన్ని జీవనశైలి వ్యాధులు తక్కువ వయసులోనే వస్తున్నాయని ప్రముఖ హృద్రోగ నిపుణుడు డాక్టర్ వై.రామ్‌కిషోర్ సూచించారు. వాకర్స్ క్లబ్, తెనాలి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక కవిరాజ పార్కులోని వీజీకే భవన్లో ఏర్పాటైన సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు గుత్తా వెంకటరత్నం అధ్యక్షత వహించారు. 'గుండెపోటుకు కారణాలు-నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అంశంపై డీవీసీ హాస్పటల్‌కు చెందిన హృద్రోగ నిపుణుడు డాక్టర్ వై.రామ్‌కిషోర్ సభ్యులకు అవగాహన కల్పించారు. క్లబ్ కార్యదర్శి కడియాల రవిబాబు స్వాగతం పలికారు. వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి మాట్లాడారు.డాక్టర్ సాయికృష్ణ అతిథిని పరిచయం చేశారు. మొవ్వా సత్యనారాయణ, పాటిబండ్ల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలను జిందాల్‌కు తరలించండి

తెనాలిఅర్బన్: పట్టణంలో ఉత్పత్తి అయిన వ్యర్థాలను జిందాల్‌కు తప్పని సరిగా పంపాలని మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మువ్వా యేసుబాబు ఆదేశించారు. మంగళవారం ఆయన కంపోస్టుయార్డును పరిశీలించారు. యార్డులోని రహదారిపై వ్యర్థాలు ఉండటాన్ని గమనించిన ఆయన అసహనం వ్యక్తం చేశారు. జిందాల్‌కు తరలించకుండా ఎందుకు యార్డులో పోస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటి తప్పులు చేయవద్దని సూచించారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

తెనాలిఅర్బన్: గర్భిణులు మంచి పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వచ్చని నందులపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. ఆశా దినోత్సవ వేడుకల్లో భాగంగా నందులపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో గర్భిణులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఎక్కువగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, కోడి గ్రుడ్లు, పప్పుధాన్యాలు, తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మలేరియా విభాగ తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకంత, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, డీపీఎం జంగం శ్యామ్, హెచ్‌వీ పుష్పలత పాల్గొన్నారు.


కంచర్లపాలెంలో నివాళులర్పిస్తున్న పాదిలి శ్రీనివాసరావు


తెనాలి సీబీఎన్ కాలనీలో నిర్వహించిన అన్నదానం


రూరల్ మండలం కొలకలూరులో వైఎస్ విగ్రహానికి నివాళి


కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నేతలు

విప్లవాత్మక సంస్కరణల సారథి డాక్టర్ వైఎస్సార్

- ఘనంగా రాజన్న వర్ధంతి కార్యక్రమాలు
- సేవలను స్మరించుకున్న అభిమానులు
- వైఎస్ విగ్రహాలకు, చిత్రపటానికి ఘన నివాళులు
- పేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ

తెనాలి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని తెనాలి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి ఆయా వేడుకల్లో పాల్గొన్నారు. వై.ఎస్. విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అన్నదానం, దుప్పట్లు పంపిణీ వంటి సేవలను అందజేశారు.

సంస్కరణల సారథి..

దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి తన విప్లవాత్మక సంస్కరణలతో రాష్ట్రంలో పేదలు, బడుగువర్గాల జీవనప్రమాణాలను మెరుగుచేయటమే కాకుండాఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. రూరల్ మండలం కొలకలూరులో జరిగిన డాక్టర్ వైఎస్ 16వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి అక్కడి వైఎస్ విగ్రహానికి పూలమాల వేసిన మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడారు. డాక్టర్ వైఎస్ పేదలపై చూపిన ప్రేమను, అమలుచేసిన సంక్షేమ పథకాల కారణంగానే ఈరోజున రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకుంటున్నారని చెప్పారు. మరీ ముఖ్యంగా పేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని దేశంలోని పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయని గుర్తుచేశారు. ఆయన ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, ఎందరో పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులను చేసిందన్నారు. ఆయన ఆశయాలను వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి తుచ తప్పక అనుసరించారని, రాష్ట్ర ప్రజలు కూటమి పాలనను, డాక్టర్ వై.ఎస్, జగన్‌మోహన్ రెడ్డి పాలనను బేరీజు వేసుకుంటున్నారని చెప్పారు. మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ ఫణికుమార్, పార్టీ గ్రామ అధ్య క్షుడు ప్రసాదం సురేష్, కోడూరు లూకా, కొలనేటి దాసు, జీవీఆర్, తులాబందుల కోటేశ్వరరావు, షేక్ ఖాజా, షేక్ జిలాని, టైలర్ నాగేశ్వరరావు, రూరల్ యూత్ అధ్యక్షుడు కుర్రా జస్వంత్ యాదవ్, కార్తీక్, రామిరెడ్డి, సుభాని పాల్గొన్నారు.

సంక్షేమంతో సుపరిపాలన అందించిన వైఎస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంతో సుపరిపాలన అందించిన డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి తన సువర్ణ పరిపాలనతో నేటికీ ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రణరంగ చౌక్‌లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పార్టీ నాయకులు అక్కడి డాక్టర్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. శ్రద్ధాంజలి ఘటించారు. చైర్‌పర్సన్ రాధిక మాట్లాడుతూ డాక్టర్ వై.ఎస్.అమలుచేసిన సంక్షేమ పథకాలను ఆయన తనయుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరింత మెరుగ్గా అమలుచేసి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని చెప్పారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ల కల్పనతో వారి ఉన్నతికి దోహదపడినట్టు కౌన్సిలరు షేక్ దుబాయ్‌బాబు చెప్పారు. తన సంక్షేమ పథకాలతో డాక్టర్ వైఎస్ ప్రతి పేదవాడి గుండెచప్పుడులోనూ ఉన్నారని పార్టీ పట్టణ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు అందిన కార్పొరేట్ విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల ప్రయోజనాలపైనా పార్టీ నాయకులు మాట్లాడారు. కౌన్సిలర్లు యాతాటి అనిల్, వీర్లపాటి విజయలక్ష్మి, మల్లెబోయిన రాము, పెదలంక వెంకటేశ్వరరావు, కో–ఆప్షన్ సభ్యులు పెచింగ్ సుభాని, బచ్చనబోయిన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు తాడిబోయిన రమేష్, చుక్క ఆనంద్, కాళిదాసు వెంకటేశ్వరరావు, శానంపూడి రఘురాం రెడ్డి, కొడాలి క్రాంతి, కటివర పు దేవయ్య, మన్నవ ప్రభాకర్, షేక్ జకీరా, షేక్ ఇస్రాత్, ఇందిరా ప్రియదర్శిని, కమాదుల స్వామి, బత్తుల గోపి, టెక్స్ బాల, షేక్ ఖదీర్, అక్కిదాసు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జలగం రామకృష్ణ కఠారి హరీష్, పెసర్లంక రమణ, యలవర్తి సాంబశివరావు, అత్తోట అమృతరాజు, అమర్లలూరి సీమోను పాల్గొన్నారు

రాజీవ్ గృహకల్ప సముదాయంలో...

స్థానిక చంద్రబాబుకాలనీలోని రాజీవ్ గృహకల్ప అపార్టుమెంట్ల వద్ద మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ పాల్గొన్నారు. వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే అన్నదానం నిర్వహించారు. స్థానిక నాయకులు పెదలంక వెంకటేశ్వరావు, శానంపూడి రఘురామ్‌రెడ్డి మాట్లాడుతూ, రాజీవ్ గృహకల్పలో ఇప్పుడు 425 కుటుంబాలు నివసిస్తున్నాయంటే అందుకు కారణం డాక్టర్ వైఎస్ అని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో షేక్ సుభాని, చెన్నయ్య, కృష్ణారెడ్డి, డాక్టర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు

పేదల గుండెచప్పుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి


కొల్లిపర బొంతు వారి గుడి వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పార్టీ ప్రజాప్రతినిధులు


కొల్లిపర మాయబజార్ సెంటర్లో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం


తూములూరులోని ఎస్సీ కాలనీలలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

రాజన్న సేవలు మరువలేనివి

కొల్లిపర: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని దుగ్గిరాల మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి, తెనాలి నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వర్ధంతిని పుస్కరించుకొని మంగళవారం మండలంలోని కొల్లిపర, తూములూరు, చివలూరు ఆయా గ్రామాల్లోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి మాజీ ఎమ్మెల్యేలు శివరామకృష్ణారెడ్డి, శివకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాలుగా ఉన్న సమయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ఎటు వంటి వివక్షత లేకుండా అందించారన్నారు. ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీయింబమెంట్, ఇళ్ల నిర్మాణాలు, జలయజ్ఞం, రైతులకు రుణాలు మాఫీ, ఉచిత విద్యుత్ అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు.

కొల్లిపరలో....

కొల్లిపర గ్రామంలోని బొంతు వారి గుడి వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పార్టీ మండల అధ్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి, ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, సర్పంచ్ పిల్లి రాధిక, పార్టీ గ్రామకన్వీనర్ భీమవరపు శివకోటిరెడ్డి, పార్టీ యువత అధ్యక్షుడు ఈమని యస్వంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి, ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి మరియు ఇతర నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళాఅధ్యక్షురాలు సుజాత, నెర్ల కుటుంబరెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, గుదివిల్ కృష్ణారెడ్డి, బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి, బొంతు శ్రీనివాసరెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, అవుతు సాంబిరెడ్డి,వంగా భూషిరెడ్డి, గడ్డం సుబ్బారెడ్డి, చెంచల రామిరెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

- కొల్లిపర మాయబజార్ సెంటర్లో ఎర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ , సర్పంచ్ పిల్లి రాధిక, ఎంపీటీసీ చిలువూరి ఝాన్సీ, పార్టీ ఉపాధ్యక్షుడు నాల్లాడి బుజ్జిబాబు , మంద్రు రాజు, పిల్లి గంగాధర్ తో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 150 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నవ నాని, కనపర్తి రంగారావు, అంబేద్కర్ యూత్ ,వంగా సుధాకరరెడ్డి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.
- తూములూరు గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, దుగ్గిరాల మాజీ ఎమ్మెల్యే మర్రెడ్డి శివరామకృష్ణారెడ్డి , పార్టీ గ్రామ కన్వీనర్ బద్దిగం శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచ్ ఎ.శివారెడ్డి, కొల్లి రాఘవారెడ్డి, మర్రెడ్డి బ్రహ్మారెడ్డి తో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అవుతు బసవపున్నారెడ్డి, అవుతు పోతిరెడ్డి, మోర్ల శ్రీను, మర్రెడ్డి సాంబిరెడ్డి, ముక్కంటి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- తూములూరు ఎస్సీ కాలనీలలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్,కనపర్తి ప్రకాష్, జ్యోతుల సుధీర్, కారుమంచి ఆశోక్‌తో కలసి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.
- చివలూరు గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, సర్పంచ్ బొంతు వేణు గోపాలరెడ్డి, ఎంపీటీసీ కారుమంచి పృదీకుమార్ లతో కలసిపూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎండ్రపాటి స్టాలిన్, రాజశేఖర్ బాబు, బాదం సురేష్ తరదితరులు పాల్గొన్నారు.

తెనాలిటౌన్: హరితాంధ్రప్రదేశ్ నిర్మాత, అపరభగీరథుడు, పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయమని మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు పేర్కొన్నారు. దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని మండలంలో ఘనంగా నిర్వహించారు. రూరల్ మండలం గుడివాడ గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరోగ్యప్రధాత రాజశేఖర్‌రెడ్డి జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో బురదగుంట రమేష్, కడియాల శివరామబ్రహ్మం, తురకారాజేష్, పిల్లి సాల్మన్‌రాజు, అబ్రహాం, మోషే, కొలకలూరి బుచ్చియ్య, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- కఠెవరం గ్రామంలో వైఎస్సార్ సెంటర్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతుబాంధువునిగా పేదల పెన్నిధిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. నేటి రాజకీయ నాయకులు రాజశేఖర్‌రెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తమ్మా కోటిరెడ్డి, కె.పవన్ కుమార్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసరెడ్డి, టి.హరినాథరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, తమ్మా శివారెడ్డి, టి.శ్రీనివాసరెడ్డి, దినేష్‌రెడ్డి, కొల్లి వెంకటరెడ్డి, కారుమూరి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
- కంచర్లపాలెం గ్రామంలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గ్రామపార్టీ కన్వీనర్ పాదిలి శ్రీనివాసరావు పాల్గొని రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కఠెవరపు శివయ్య, కోపల్లె సురేష్, కె.స్వామి, కె.వంశీ, ఆర్.అనిల్, వై.మహేష్, వై.రవీంద్రబాబు తదితరులు ఉన్నారు. స్థానిక మారీసుపేటలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుక ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి చందు సాంబశివుడు పాల్గొని రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్‌పార్టీలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు రాష్ట్ర ప్రజలకు ఆయన అందించిన సంక్షేమం అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు పి.నాగసూర్యశశిధరరావు, జి.ద్వారక శ్రీనివాస్, మల్లవరపు ప్రసాద్, ఎం.పూర్ణచంద్రరావు, పెనుగొండ శివకుమార్, పిల్లి ప్రభాకర్, రమేష్, స్టీవెన్‌బాబు, శంకరరావు, అయ్యప్ప, కోటేశ్వరరావు, సుబ్బారావు, అనిల్, కార్తీక్, కృష్ణ, మల్లికార్జునరావు, నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి డాక్టర్ వైఎస్సార్

మున్నంగి(కొల్లిపర): పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్‌సీపీ పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి కొనియాడారు. మంగళవారం మండలంలోని మున్నంగి గ్రామంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రానికి అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేశారు. తొలుత గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న వై.ఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి వెంకటప్పారెడ్డి సర్పంచ్ వేమూరి దీనమ్మతో కలసి పూలమాలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ వర్ధంతి పురస్కరించుకొని మునికోటిపురం సోషల్ వెల్ఫేర్ సొసైటీ తరుపున గ్రామంలోని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జూపల్లి కిషోర్ కి చెక్కు రూపంలో 24 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆళ్ల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు ఆళ్ల మల్లారెడ్డి, తమ్మా సుజాత, ఈదా రామిరెడ్డి, వేమూరి కిషోర్‌బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందిస్తున్న సొసైటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

అపర భగీరథుడు డాక్టర్ వైఎస్సార్

తెనాలిఅర్బన్: అపర భగీరథుడు డాక్టర్ వైఎస్ రాజవేఖర్‌రెడ్డి అని కొండవీటి సేవా సమితి తెనాలి అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కొండవీటి సేవా సమితి ఆధ్వర్యంలో రణరంగ్‌చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ రాష్ట్రంలో సుపరిపాలన అందించారని గుర్తుచేశారు. ప్రజల హృదయాల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఆయన నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కిక్కురి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి కామిరెడ్డి చెన్నారెడ్డి, కోశాధికారి ఉడుముల చిన్న బాలకోటిరెడ్డి, వుయ్యూరి సంజీవరెడ్డి పాల్గొన్నారు.


డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న సంజీవరెడ్డి


కఠెవరంలో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు


గుడివాడలో నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు


మున్నంగిలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


తెనాలి రణరంగచౌక్‌లోని వైఎస్ విగ్రహానికి నివాళి అర్పించిన శివకుమార్, పార్టీ నేతలు

ఐక్యపోరాటాలతోనే హక్కుల సాధన

కొలకలూరు(తెనాలి): ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవడం సాధ్యపడుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.రమణతో కలిసి మంగళవారం రూరల్ మండల గ్రామం కొలకలూరులోనా ప్రా మిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆశా వర్కర్లతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నేతాజీ మాట్లాడుతూ, సుదీర్ఘ పోరాటంతోనే ఆశ వర్కర్ల వేతనాలు పెంపు సాధ్యపడిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఆశ వర్కర్లకు గ్రాట్యూటీ చెల్లింపునకు ఆమోదించిన విషయాన్ని, దాని నిబంధనలను వివరించారు. ఆశ యాప్ ద్వారా ఆశ వర్కర్ల హాజరు నమోదు చేసుకోవచ్చని, ఆశా వర్కర్ పరిధిలో వివరాలను కూడా యాప్‌లో నమోదు చేయవచ్చునని, ప్రత్యేకంగా రికార్డులు నిర్వహించాల్సిన అవసరం లేదన్నారు. అందుకనుగుణంగా ఆశవర్కర్లు నడుచుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే యూనియన్ దృష్టికి తేవాలన్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం ఆశ వర్కర్ల వేతనాన్ని పెంచారని, ప్రస్తుతం నిత్యాసరాల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో వారి వేతనాలు కనీసం రూ.20వేలకు పెంచాలని, వారికి శాశ్వత ఉద్యోగులకు వర్తింపజేసే సాధారణ సెలవులు, ప్రసూతి సెలవు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.రమణ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పని భారం పెరిగిందన్నారు. కొలకలూరు పీహెచ్‌సీ ఆశ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా ములకా శివసాంబిరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులుగా సుద్దపల్లి కవిత, వరలక్ష్మి, కోశాధికారిగా వీర రాఘవమ్మను ఎన్నుకున్నారు.

తెనాలిలో ఉపాధ్యాయులకు సత్కారం

తెనాలి: పట్టణంలోని వివిధ పురపాలక పాఠశాలల్లో ఎస్జీటీలుగా పనిచేస్తూ 2025 డీఎస్సీలో నందు తదుపరి పదోన్నతి పోస్ట్ అయిన వివిధ సబ్జెక్టులకు స్కూల్ అసిస్టెంట్లుగా ఎంపికైన ఉపాధ్యాయుల ఆత్మీయ అభినందనను మంగళవారం సాయంత్రం నిర్వహించారు. స్థానిక ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో పట్టణశాఖ ఆధ్వర్యంలో జరిగిన సభకు పట్టణ శాఖ అధ్యక్షుడు ఏవీ గోపాలరావు అధ్యక్షత వహించారు. తెనాలి మండల విద్యాశాఖ అధికారి-2 జయంతిబాబు మాట్లాడుతూ కష్టపడి ప్రణాళికా బద్ధంగా తయారై, డీఎస్సీలో తదుపరి పోస్టుకు ఎంపికైన అందరికీ అభినందనలు తెలియజేశారు నూతన పోస్టులో చేరిన తర్వాత విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తూ మంచి పేరుప్రఖ్యాతలు తెచ్చుకోవాలని సూచించారు. ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.రామచంద్రయ్య మాట్లాడుతూ మంచి విషయ పరిజ్ఞానం ఉన్న మీరు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. గుంటూరు జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రసాద్‌బాబు, తెనాలి, వేమూరు ఏరియా కార్యదర్శులు డీవీ సుబ్బారావు ఎం.శ్రీధర్, సీనియర్ నాయకుడు ఈ.అంబరీషుడు మాట్లాడారు.